క్లుప్తంగా

భూహక్కు పత్రాలు ఇవ్వాలి



సిరికొండ: పోడు భూముల సాగుచేసే రైతులకు హక్కు పత్రాలు ఇవ్వాలని అఖిల భారత రైతు కూలీ సంఘం డివిజన్ కార్యదర్శి కారల్ మార్క్స్ కోరారు. పోడు భూములకు పట్టాలివ్వాలనే డిమాండ్‌తో ఈ నెల 20న హైదబాద్‌లో ధర్నా చౌక్‌లో మహ ధర్నా చేపట్టినట్లు ఆయన తెలిపారు. మండలంలోని గడ్కోల్ గ్రామంలో ధర్నాకు సంబంధించిన కరపత్రాలను బుధవారం ఆయన ఆవిష్కరించారు. నాయకులు గులాంహుస్సేన్, ఊషన్న, భూమేష్, శివరాజు తదితరులు పాల్గొన్నారు.

చిరు తిండ్ల ప్యాకింగ్‌పై ముద్ర ఉండాలి

నిజామాబాద్‌నాగారం: వినియోగదారులు నిత్యం కొనుగోలు చేసే ఆహార పదార్థాలు, చిరు తిండ్ల ప్యాకింగ్‌కు వాటి నాణ్యతను సూచించే హెచ్చరికల ముద్ర ఉండాలని జిల్లా వినియోగదారుల సమాచార కేంద్ర అధ్యక్షుడు మాయావార్ రాజేశ్వర్ ఒక ప్రకటనలో తెలిపారు. తద్వారా వినియోగదారులకు ఆరోగ్యకరమైన వస్తువులను ఎంపిక చేసుకునే అవకాశం పెరుగుతుందని జాతీయ పోషకాహార సంస్థ ఎన్‌ఐఎన్ నిర్వహించిన సర్వేలో వెల్లడయిందన్నారు. ఏ వస్తువు ఎంత నాణ్యతమైనదనే సమాచారం తెలిపేందుకు ప్రస్తుతం భారత్‌లో స్మాల్ రేటింగ్ ఇస్తున్నారని తెలిపారు. ఇప్పుడు పోషక విలువలకు సంబంధించిన సమాచారాన్ని ప్యాకెట్ వెనుక భాగంలో ముద్రిస్తున్నారని తెలిపారు.

ఏజీపీ ప్రదీప్‌కు సన్మానం



తెయూ(డిచ్‌పల్లి): అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ (ఏజీపీ)గా నియమితుడైన తెయూ పూర్వ విద్యార్థి యెండల ప్రదీప్‌ను బుధవారం తెలంగాణ యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ రవీందర్ సత్కరించారు. వీసీ మాట్లాడుతూ.. ఉద్యమకారులను గుర్తిస్తూ ప్రభుత్వం అవకాశాలు కల్పించడం అభినందనీయమన్నారు. తెయూ కంట్రోలర్ ప్రొఫెసర్ అరుణ, మాస్‌కమ్యూనికేషన్ హెచ్‌వోడీ ఘంటా చంద్రశేఖర్, అసిస్టెంట్ రిజిస్ట్రార్ సాయాగౌడ్, శ్రీనివాస్‌గౌడ్ ఉన్నారు.

'హాత్ సే హాత్ జోడో'లో జిల్లా నేతలు



నిజామాబాద్ సిటీ: పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి చేపట్టిన హాత్‌సే హాత్ జోడో కార్యక్రమం కొనసాగుతోంది. బుధవారం మహబూబాబాద్ నియోజకవర్గంలో కొనసాగిన యాత్రలో జిల్లా కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. మాజీ మంత్రి, పీసీసీ కోశాధికారి సుదర్శన్‌రెడ్డి, డీసీసీ అధ్యక్షుడు మానాల మోహన్‌రెడ్డి, మాజీవిప్ ఈరవ్రతి అనిల్, టీపీసీసీ ఉపాధ్యక్షుడు తాహెర్ బిన్ హందాన్, ప్రధాన కార్యదర్శులు గంగాధర్, నగేష్‌రెడ్డి, డీసీసీ ఉపాధ్యక్షుడు సిరికొండ గంగారెడ్డి, పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్‌కు అండగా నిలవాలి



మోపాల్(నిజామాబాద్‌రూరల్): సీఎం కేసీఆర్ కు రాష్ట్ర ప్రజలందరూ అండగా నిలవాలని ధర్పల్లి జెడ్పీటీసీ బాజిరెడ్డి జగన్మోహన్ పేర్కొన్నారు. నగరంలో బుధవారం ఆయన విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా జగన్మోహన్ మాట్లాడుతూ.. ప్రగతిభవన్‌ను పేల్చేయాలన్న టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలను ఆయన తీవ్రంగా ఖండించారు. రాష్ట్రంలో ఎలాంటి పరిణామాలు చోటుచేసుకున్నా.. రేవంత్‌రెడ్డిని బాధ్యుల్ని చేయాలని, ఆయన వ్యాఖ్యలను సుమోటోగా స్వీకరించి కేసు నమోదు చేయాలన్నారు.

సీసీరోడ్డు పనులకు భూమిపూజ



నిజామాబాద్ సిటీ: గాంధీనగర్ తండా మలారం శివారులోగల లింగేశ్వర ఆశ్రమం, ఆలయానికి వెళ్లేందుకు బుధవారం సీసీరోడ్డు నిర్మాణానికి ఆశ్రమ స్వామీజీ పిట్ల కృష్ణమహారాజ్ భూమిపూజ చేశారు. సర్పంచులు నగేష్, అనూష, జెడ్పీటీసీ సుమలత గోపాల్ రెడ్డి, వైస్ ఎంపీపీ అన్నం సాయిలు, బీఆర్ఎస్ నేతలు మధుకర్‌రావు, గోపాల్‌రెడ్డి, ప్రేమ్‌నాయక్, గోపాల్‌నాయక్, శంకర్, మారయ్య పాల్గొన్నారు.

శరవేగంగా డ్రెయినేజీ నిర్మాణం

- కొత్త కలెక్టరేట్ సమీపంలో రూ. 2కోట్లతో జరుగుతున్న పనులు
- వర్షం, డ్రెయినేజీ నీటి సమస్యకు పరిష్కారం



కొనసాగుతున్న కల్వర్టు నిర్మాణం



కొత్త కలెక్టరేట్ వద్ద నిర్మాణంలో ఉన్న సీసీ డ్రెయినేజీ

నిజామాబాద్‌నాగారం: వర్షాకాలంలో నగర శివారులోని కలెక్టరేట్‌లోకి వర్షపునీరు, మురుగునీరు కలిసి చెరువును తలిపించింది. దీంతో ఈ ప్రాంతంలో రాకపోకలకు తీవ్ర ఇక్కట్లు ఎదరయ్యాయి. అధికారులు సమస్య పరిష్కారానికి గతంలోనే ప్రణాళికలు రూపొందించి, డ్రెయినేజీ నిర్మాణాన్ని ప్రారంభించారు. సుమారు రూ.2కోట్ల నిధులతో పనులు ప్రారంభం కాగా.. శరవేగంగా కొనసాగుతున్నాయి.

డ్రెయినేజీ నుంచి చెరువు వరకు..

కొత్త కలెక్టరేట్ ఎదురుగా రహదారిపై రెండు కల్వర్టుల నిర్మాణం చేయడానికి ప్రణాళికలు రూపొందించారు. ఇప్పటికే 350మీటర్ల సీసీ డ్రైనేజీ నిర్మాణం పూర్తి చేశారు. రహదారిపై ఒక కల్వర్టు నిర్మాణం పూర్తి అయ్యింది. మరో కల్వర్టు నిర్మాణం జరగాల్సి ఉంది. కల్వర్టుల నిర్మాణం పూర్తి కాగానే కొత్త కలెక్టరేట్, ఐటీ హబ్ మధ్యలో నుంచి డ్రెయినేజీ నీరు నేరుగా చెరువులకు వెళ్లే విధంగా నిర్మాణం చేయనున్నారు. ఈక్రమంలో పనుల్లో ఇంకా వేగం పెంచి, నాణ్యత ప్రమాణాలు పాటించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని నగర వాసులు కోరుతున్నారు.

ఏప్రిల్ వరకు పూర్తి చేస్తాం..



డ్రెయినేజీ నిర్మాణం పూర్తయ్యింది. కల్వర్టుల నిర్మాణ పనులు జరుగుతున్నాయి. నగర ప్రజలకు, వాహనాదారులకు ఇబ్బందులు కలుగకుండా ఉండేందుకు అన్ని రకాల జాగ్రత్తలు తీసుకొని పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటున్నాం. పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించేలా ఆదేశాలు ఇచ్చాను. ఏప్రిల్ వరకు పనులు పూర్తి చేస్తాం.

– రమేష్, ఆర్‌అండ్‌బీ ఈఈ, నిజామాబాద్

ఒకరు మూడేళ్లు.. మరొకరు రెండేళ్లు!

- బాడ్సి సొసైటీ ఛైర్మన్‌గిరిపై రాసుకున్న ఒప్పంద పత్రం
- గడువు ముగియడంతో తెరపైకి వచ్చిన పంచాయితీ
- ఎమ్మెల్యే బాజిరెడ్డిని కలిసిన డైరెక్టర్లు!



బాడ్సి సొసైటీ కార్యాలయం

మోపాల్(నిజామాబాద్‌రూరల్): మండలంలోని బాడ్సి సొసైటీలో ఛైర్మన్ గిరిపై రాసుకున్న 'ఒప్పందం' పంచాయితీ తాజాగా తెరపైకి వచ్చింది. ఒకరు మూడేళ్లు, మరొకరు రెండేళ్ల పాటు ఛైర్మన్ పదవిలో కొనసాగాలని ఒప్పంద పత్రం సారాంశం. సాక్షాత్తు ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్దన్ సమక్షంలో చేసుకున్న ఒప్పందం కావడం, గడువు సమీపిస్తుండటంతో సదరు డైరెక్టర్ తోటి డైరెక్టర్లతో ఆయనను కలిసినట్లు తెలిసింది. ప్రస్తుతం ఈ ఒప్పందం పంచాయితీపై మండలంలో జోరుగా చర్చ జరుగుతోంది.

13మంది డైరెక్టర్లు..

బాడ్సి సొసైటీ పరిధిలో కులాస్‌పూర్, ముదక్‌పల్లి, గుడి తండా, శ్రీరాంనగర్ తండా, సింగంపల్లి, చిన్నాపూర్, మంచిప్ప, కాల్పోల్, అమ్రాబాద్, ఎల్లమ్మకుంట, బైరాపూర్, తదితర గ్రామాలు ఉన్నాయి. మొత్తం 13 మంది డైరెక్టర్లు ఉన్నారు. బాడ్సి, ముదక్‌పల్లి గ్రామాలకు నలుగురు డైరెక్టర్ల చొప్పున ఉన్నారు. గతంలో ఛైర్మన్ కోసం రెండు గ్రామాల మధ్య పోటీ నెలకొనగా, మండల నాయకులు జోక్యం చేసుకుని మొదటి మూడేళ్లు బాడ్సికి చెందిన మోహన్‌రెడ్డి, తర్వాత రెండేళ్లు ముదక్‌పల్లికి చెందిన అల్లూరి సాయిరెడ్డి పదవిని చేపట్టాలని ఒప్పంద పత్రం రాసుకున్నారు. ఒప్పందం ప్రకారం ఫిబ్రవరి చివరి నాటికి ప్రస్తుతం ఛైర్మన్ పదవి చేపట్టి మూడేళ్లు పూర్తికావస్తోంది. దీంతో ముదక్‌పల్లికి చెందిన సదరు డైరెక్టర్ అల్లూరి సాయిరెడ్డి తోటి డైరెక్టర్లతో ఇటీవల ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్దన్‌ను కలిసినట్లు తెలిసింది. అసెంబ్లీ సమావేశాలు పూర్తయిన తర్వాత ఈవిషయమై చర్చిద్దామని చెప్పినట్లు సమాచారం. ఎమ్మెల్యే చెంతకు పంచాయితీ చేరడంతో పాత వారినే కొనసాగిస్తారా.. లేక కొత్త వారికి అప్పజెప్తారా అనేది వేచి చూడాలి.

పోడు భూముల సమస్యను పరిష్కరించాలి



కలెక్టర్‌ను సన్మానిస్తున్న జెడ్పీటీసీ మాన్‌సింగ్



కలెక్టర్‌ను సన్మానిస్తున్న మేయర్ నీతూకిరణ్

సిరికొండ: మండలంలో నెలకొన్న పోడు భూముల సమస్యను పరిష్కరించాలని జెడ్పీటీసీ మాన్‌సింగ్ డిమాండ్ చేశారు. ఈమేరకు బుధవారం ఆయన నిజామాబాద్ కలెక్టరేట్‌లో కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతును కలిసి, సమస్యను విన్నవించారు. పోడు భూములు సాగు చేస్తున్న ప్రతి గిరిజనుడికి పట్టాలివ్వాలని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ విషయమై కలెక్టర్ సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. అంతకుముదు ఆయన కలెక్టర్‌ను సన్మానించారు.

కలెక్టర్‌ను కలిసిన మేయర్

నిజామాబాద్‌నాగారం: నిజామాబాద్ కలెక్టరేట్‌లోని నూతన కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతును బుధవారం మేయర్ నీతూకిరణ్ కలిసి, సన్మానించారు.కార్యక్రమంలో కార్పొరేటర్లు పాల్గొన్నారు.

పన్నెండేళ్ల సమస్యకు పరిష్కారం



డిచ్‌పల్లి: మండలంలోని కొరట్‌పల్లి గ్రామంలో పన్నెండేళ్ల నుంచి ఉన్న డ్రెయినేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం లభించింది. గ్రామంలో బుధవారం డీఎల్‌పీవో నాగరాజు ఆధ్వర్యంలో ఎంపీడీవో టీవీఎస్ గోపిబాబు, తహసీల్దార్ శ్రీనివాస్‌రావు, ఎస్సై గణేష్, ఎంపీవో నిట్టుకిషన్‌రావు, జీపీ పాలకవర్గం, ప్రజల సమక్షంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. చర్చల అనంతరం డ్రెయినేజీ నిర్మాణం కోసం తన సొంత పట్టా భూమిని ఇచ్చేందుకు సరసాని రాంరెడ్డి, అతడి కుటుంబసభ్యులు ముందుకు వచ్చారు. ఈసందర్భంగా రాంరెడ్డి కుటుంబసభ్యులకు గ్రామ పంచాయతీ పాలకవర్గం, ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. అధికారులు, సర్పంచ్ నీరడి శ్రీజ ప్రమోద్, ఉపసర్పంచ్ నవీన్‌రెడ్డి, కార్యదర్శి నగేష్, కృషిని గ్రామస్తులు అభినందించారు.

ఇంటింటికీ పూల మొక్కలను పంపిణీ చేయాలి



నర్సరీని పరిశీలిస్తున్న డీఆర్‌డీవో చందర్‌నాయక్

జక్రాన్‌పల్లి: గ్రామంలో ప్రతి ఇంటికి పూల మొక్కలను పంపిణీ చేయాలని జిలా గ్రామీణాభివృద్ధి సంస్థ అధికారి చందర్‌నాయక్ తెలిపారు. మండలంలోని సికింద్రాపూర్ నర్సరీ, క్రీడా ప్రాంగణాన్ని బుధవారం ఆయన పరిశీలించారు. గ్రామస్తులకు ఉపయోగపడే మొక్కలను నర్సరీలో పెంచాలని అన్నారు. క్రీడా ప్రాంగణాన్ని మరింత అభివృద్ధి చేయాలని అధికారులకు సూచించారు. ఎంపీపీ కుంచాల విమల రాజు, ఎంపీడీవో లక్ష్మణ్, ఏపీవో రవి, టెక్నికల్ అసిస్టెంట్ రాంబాబు పాల్గొన్నారు.

'అన్ని వర్గాల సంక్షేమం కాంగ్రెస్‌తోనే సాధ్యం'



ప్రజలతో మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

జక్రాన్‌పల్లి: దేశ సుస్థిరత, అన్ని వర్గాల సంక్షేమం కేవలం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ భూపతిరెడ్డి, కాంగ్రెస్ నాయకులు శేఖర్‌గౌడ్, జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు ముప్ప గంగారెడ్డి పేర్కొన్నారు. మండల కేంద్రంలో బుధవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో హాత్ సే హాత్ జోడో కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో వారు పాల్గొని, పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్రను వివరించారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. డీసీసీ కార్యదర్శి భాస్కర్ రెడ్డి, సంజీవ్‌రెడ్డి, మండల అధ్యక్షుడు చిన్నారెడ్డి, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్‌గౌడ్, ఉపాధ్యక్షుడు లక్ష్మణ్, వినోద్, అరుణ్, రమేష్, కనకరవి, సాయరెడ్డి, బాలయ్య, మోహన్‌నాయక్ ఉన్నారు.

ఆధ్యాత్మికం

వైభవంగా శ్రీవారి కల్యాణోత్సవం



జక్రాన్‌పల్లి: మండలంలోని అర్గుల్‌లో బుధవారం శ్రీలక్ష్మీ వేంకటేశ్వర స్వామి కల్యాణోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈసందర్భంగా గ్రామంలో స్వామి వారికి పల్లకిలో ఊరేగింపు నిర్వహించారు. అనంతరం ఆలయంలో వేద పండితుడు రాజేష్‌శర్మ ఆధ్వర్యంలో స్వామివారి తిరుకల్యాణం నిర్వహించారు. గ్రామాభివృద్ధి కమిటీ, ఆలయ కమిటీ తరపున భక్తులకు అన్నదానం చేశారు. సర్పంచ్ గోర్త పద్మ, ఉపసర్పంచ్ గోర్త రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణ పనులకు భూమిపూజ



సిరికొండ: మండలంలోని హుస్సేన్‌నగర్ గ్రామంలోగల పొట్లగుట్టపై బుధవారం వేంకటేశ్వరస్వామి ఆలయ నిర్మాణ పనులకు భూమిపూజ చేశారు. ఆలయ నిర్మాణానికి ఆర్టీసీ ఛైర్మన్, రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్దన్ రూ. 12లక్షల నిధులు మంజూరు చేయించారని గ్రామస్తులు తెలిపారు. ఉపసర్పంచ్ మోతె దేవేందర్‌రెడ్డి, ఏఈ రమేష్, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు నర్సారెడ్డి పాల్గొన్నారు.

నిరంతరంగా విద్యుత్ సరఫరా చేయాలి



మోపాల్(నిజామాబాద్‌రూరల్): వ్యవసాయానికి విద్యుత్ కోతలు లేకుండా నిరంతరంగా సరఫరా చేయాలని బీఆర్ఎస్ మాజీ జిల్లా అధ్యక్షుడు ఈగ గంగారెడ్డి కోరారు. మండలంలోని బాడ్సి గ్రామానికి బుధవారం ఆయన విచ్చేయగా.. పలువురు రైతులు విద్యుత్ సమస్యను వివరించారు. ఈమేరకు ఆయన విద్యుత్ అధికారులను ఫోన్లో సంప్రదించి సమస్యను తెలియజేశారు. గంగారెడ్డి మాట్లాడుతూ.. సమస్యను విద్యుత్ అధికారుల దృష్టికి తీసుకెళ్లానని తెలిపారు. అధికారులు సానుకూలంగా స్పందించారన్నారు. రైతులు ఉన్నారు.

సాగునీటి కోసం రోడ్డెక్కిన రైతన్నలు



బోధన్ -నిజామాబాద్ రహదారిపై రాస్తారోకో చేస్తున్న రైతులు

ఎడపల్లి(బోధన్): మండలంలో సాగునీటి కోసం రైతులు బుధవారం రోడ్డెక్కారు. సాటాపూర్ గేట్ వద్ద రైతులు దాదాపు గంటపాటు రాస్తారోకో చేపట్టారు. తమ పంట పొలాలకు సాగునీరు అందక ఎండిపోతున్నాయని, నిజాంసాగర్ ఆయకట్టు పరిధిలోని డి–46 కాలువ ద్వారా పంట పొలాలకు సాగునీరు అందించాలని రైతులు డిమాండ్ చేశారు. డి–46 కాలువ ద్వారా సాగునీటిని విడుదల చేయాలని పలుమార్లు విజ్ఞప్తి చేసినా పట్టించుకోవడం లేదని రైతులు ఆరోపించారు. అధికారులు, ప్రజాప్రతినిధుల నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ ఆందోళన చేపట్టినట్టు రైతులు తెలిపారు. రైతులకు బోధన్ ఏసీపీ కిరణ్ కుమార్ నచ్చచెప్పి సమస్యను ఆర్డీవోకు వివరించాలని చెప్పడంతో ఆందోళన విరమించారు.

'కొనసాగుతున్న నిరసనలు'

నిజామాబాద్‌అర్బన్: పదోన్నతుల విషయమై భాషా పండితులు చేపట్టిన నిరసనలు జిల్లాలో కొనసాగుతున్నాయి. రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్, రాష్ట్ర భాషా పండిత, పీఈటీ సంఘాల ఐక్యవేదిక పిలుపు మేరకు బుధవారం భాషాపండితులు, పీఈటీలు జిల్లావ్యాప్తంగా నల్ల బ్యాడ్జీలు ధరించి పాఠశాలల్లో నిరసన వ్యక్తం చేశారు. తమకు పదోన్నతులు ఇచ్చేవరకు నిరంతరంగ నిరసనలు కొనసాగుతాయని వారు తెలిపారు. సంఘ ప్రతినిధులు ఎండీ జమీలుల్లా, రమణచారి, శివనాగమణి, అరుణోదయ, రేవతి, సతీష్ వ్యాస్ ప్రవీణ్ పాల్గొన్నారు.

సంక్షిప్తం

కొండాపూర్‌లో పశువైద్య శిబిరం

సిరికొండ: మండలంలోని కొండాపూర్ గ్రామంలో బుధవారం పశువైద్య శిబిరం నిర్వహించినట్లు మండల పశు సంవర్ధక శాఖ అధికారి బాబురావు తెలిపారు. 73 దూడలకు వ్యాధులు రాకుండా టీకాలు వేసినట్లు తెలిపారు. 26 పశువులకు గర్భాశయ వ్యాధులకు చికిత్స చేసినట్లు తెలిపారు. సర్పంచ్ రమేష్, సిబ్బంది శ్రీనివాస్, చంద్రశేఖర్, రంజిత్, మమత, మౌనిక పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్యాడ్ల పంపిణీ

నిజామాబాద్‌నాగారం: నగరంలోని సరస్వతీ శిశు మందిర్‌లో బుధవారం పలువురు విద్యార్థులకు శ్రీ రామ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో పరీక్ష ప్యాడ్‌లు, పెన్నులు, బిస్కెట్‌ప్యాకెట్లు పంపిణీ చేశారు. సంస్థ సభ్యులు శ్రీనివాస్, సతీష్, రాంమోహన్, సురేష్, రాజ శేఖర్, నగేష్, శ్రీనివాస్, క్రాంతి,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అలరించిన ఫుడ్‌ఫీట్ క్రాఫ్ట్ మేళా



నిజామాబాద్‌అర్బన్: నగరంలోని విజయ్ హైస్కూల్లో బుధవారం నిర్వహించిన ఫుడ్‌ఫీట్ క్రాఫ్ట్‌మేళా అలరించింది. అంతకుముందు కార్యక్రమాన్ని మేయర్ నీతుకిరణ్ ప్రారంభించారు. విద్యార్థులు ఏర్పాటు చేసిన స్టాళ్లలో ఫుడ్ ఐటమ్స్‌ను పరిశీలించారు. పాఠశాల కార్యదర్శి అమృతలత, కరస్పాండెంట్ ప్రభాదేవి, వసంత, సూజాత పాల్గొన్నారు.

ప్రాజెక్టు రిపోర్టుపై అవగాహన

నిజామాబాద్‌అర్బన్: నగరంలోని గిరిరాజ్ కళాశాలలో బుధవారం కామర్స్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ విభాగం ఆధ్వర్యంలో ప్రాజెక్టు రిపోర్టుపై అవగాహన సదస్సు నిర్వహించారు. సదస్సులో కళాశాల ప్రిన్సిపాల్ రాంమోహన్‌రెడ్డి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

'కంటి వెలుగు' సిబ్బందికి అభినందన

మోపాల్(నిజామాబాద్‌రూరల్): మండలంలోని న్యాల్‌కల్‌లో కంటి వెలుగు కార్యక్రమం విజయవంతంగా ముగిసినందుకు వైద్య, ఆరోగ్యశాఖ సిబ్బందికి బుధవారం అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా సర్పంచ్ గంగాప్రసాద్ సిబ్బందిని సన్మానించారు. ఎంపీడీవో లింగం నాయక్, ఉపసర్పంచ్ సతీష్‌కుమార్, నాయకులు నీలం గంగారాం తదితరులు పాల్గొన్నారు.

'సుకన్య సమృద్ధి యోజన'ను సద్వినియోగం చేసుకోండి



డిచ్‌పల్లి: కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సుకన్య సమృద్ధి యోజన పథకాన్ని ఆడపిల్లల తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని డిచ్‌పల్లి ఖిల్లా గ్రామం బీపీఎం నల్ల పండరినాథ్ కోరారు. గ్రామంలో బుధవారం ఆయన అంగన్‌వాడీ టీచర్లతో కలిసి సుకన్య సమృద్ధి యోజన మేళా నిర్వహించారు. పండరి మాట్లాడుతూ.. పుట్టిన నాటి నుంచి 10 సంవత్సరాలలోపు ఆడ పిల్లలు సుకన్య సమృద్ధి యోజన పథకానికి అర్హులని తెలిపారు. చిన్నపిల్లల తల్లిదండ్రులకు సుకన్య సమృద్ధి యోజన ఖాతాలను అందజేశారు. అంగన్‌వాడీ టీచర్లు అనిత, సురేఖ, శుభంరాణి, స్వప్న, రాజమణి పాల్గొన్నారు.

డీఈవో ఆకస్మిక తనిఖీ



మాక్లూర్: మండలం కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలతో పాటు కస్తూర్బా గాంధీ పాఠశాలను బుధవారం డీఈవో దుర్గా ప్రసాద్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. కిచెన్‌లో కూరగాయలు, వంట సరుకుల నాణ్యతా ప్రమాణాలను పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు. విద్యార్థుల మానసిక పరిస్థితిపై కూడా దృష్టి పెట్టి విద్యాబోధన చేయాలన్నారు. పాఠశాల ప్రత్యేక అధికారిణి ప్రగతిని ఈ సందర్భంగా ఆయన ప్రశంసించారు.

కార్మికుల సమస్యలను పరిష్కరించండి



నిజామాబాద్‌నాగారం: కార్మికులకు సంక్షేమ పథకాలు అమలు చేసి, వారి సమస్యలను తీర్చాలని భవన నిర్మాణ కార్మిక సంఘం(టీఎఫ్‌టీయూ) జిల్లా అధ్యక్షుడు బండారి(కల్లెడి) గంగాధర్ అన్నారు. నగరంలోని ప్రెస్‌క్లబ్‌లో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. భవనాలు కట్టే కార్మికులపై ప్రభుత్వం చిన్నచూపు చూస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు భవన నిర్మాణ కార్మికులకు వెంటనే 2లక్షల మోటర్‌సైకిళ్లు పంపిణీ చేయాలన్నారు. 57 సంవత్సరాలు నిండిన కార్మికులకు పింఛన్ రూ.5వేలు, ఈఎస్‌ఐ ఆస్పత్రి సదుపాయం కల్పించలన్నారు. గృహ నిర్మాణ సంఘం అధ్యక్షుడు వేణు, కార్యదర్శి ఎస్‌కె ఆరీఫ్, కోశాధికారి రామాంజనేయులు, కిషన్‌గౌడ్, రవి, రాములు, రాంచందర్, శేఖర్, ఆంజనేయులు, సాంబయ్య పాల్గొన్నారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	58,400	వెండి (కిలో)	71,500
22 క్యారెట్స్	53,880	– నిజామాబాద్ బిజినెస్	

కూరగాయల ధరలు (రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	8	15	క్యాప్సికం	30	50
బెండకాయ	60	80	గాజరుగడ్డ	25	40
జీరకాయ	50	60	పచ్చిమిర్చి	25	40
దొండకాయ	30	50	దోసకాయ	30	50
బీర్నిసుకాయ	30	50	ఆలుగడ్డ	20	40
కాకరకాయ	30	50	గోబిగడ్డ	10	20
వంకాయ	35	50	గోబిపువ్వు	25	40
పాలకూర	10	20	బీట్‌రూట్	20	40
మెంతికూర	30	50	గోరు చిక్కుడు	35	60
కొత్తిమీర	30	50	చిక్కుడుకాయ	40	60
పుదీనా	40	60			

– ఇందూరు

మాంసం ధరలు (రూ.)

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్డ్	220
		లైవ్	180
స్కిన్‌లెస్	260	మటన్	750

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లీష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్–1– రైటర్ పద్మభూషణ్–10.50
పఠాన్ (హిందీ)– 1.25,4.20,7.20,10.15
స్క్రీన్–2– శివ వేద–10.35
రైటర్ పద్మభూషణ్– 1.35,4.40
వాల్తేరు వీరయ్య–7.25,10.25
స్క్రీన్–3– మైఖేల్– 1.35
వాల్తేరు వీరయ్య–4.35
శివ వేద–7.30
రైటప్ పద్మభూషన్–10.30

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్–1– పఠాన్ – (హిందీ)– 12.15
3.30,6.45,10.00
స్క్రీన్–2 – రైటర్ పద్మభూషణ్ –10.45,1.25
వాల్తేరు వీరయ్య –7.20
పఠాన్–(హిందీ)–4.05 10.40
స్క్రీన్–3– వాల్తేరు వీరయ్య–10.15,10.45
మైఖేల్–1.35,7.30
రైటర్ పద్మభూషణ్–10.30
స్క్రీన్–4– బుట్టబొమ్మ–11.05,1.45,10.20
ప్రేమదేశం–4.25
రైటప్ పద్మభూష ణ్–7.40

దేవి	వీరసింహారెడ్డి
నటరాజ్	పఠాన్ (హిందీ)
లలితామహల్	వాల్తేరు వీరయ్య
శ్రీదేవి	తుపాకుల గూడెం
విజయ్	మైఖేల్